గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో

అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

ఉట్నూర్, మార్చి4: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, జాతర్ల, ఆసిఫాబాద్ మూడు గిరిజన ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఐదు, ఆరో తరగతుల్లో ప్రవేశాల ఎంపిక కోసం షెడ్యూల్ విడుదలైనట్లు ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉట్నూర్, జాతర్ల (బాలుర), ఆసిఫాబాద్ బాలికల క్రీడా పాఠశాలలో ఐదో తరగతిలో 40సీట్ల చొప్పున, ఆరో తరగతిలో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4, 5 తరగతులు చదువుతూ 2016 ఆగస్టులో జన్మించిన వారు ఐదో తరగతిలో, 2015 తర్వాత జన్మించిన వారు ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హులన్నారు. గిరిజన బాలబాలికలకు మాత్రమే ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6న ఉట్నూర్‌లోని కొమురంభీం కాంప్లెక్స్‌లో ఆదిలాబాద్ జిల్లా బాలబాలికలకు, ఇదే రోజున కొమురంభీం జిల్లాలో ఆసిఫాబాద్ లోని గిరిజన ఆదర్శ క్రీడా మైదానంలో బాలబాలికలకు జిల్లాస్థాయి ఎంపిక పోటీలుంటాయన్నారు. ఈ నెల7న నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లా బాలబాలికలకు, ఇదే రోజున మంచిర్యాల్ జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా బాలబాలికలకు పోటీలు ఉంటాయన్నారు. ఈ నెల10న ఉట్నూర్ కేబీలోని మైదానంలో ఉమ్మడి జిల్లాస్థాయిలో బాలుర తుది ఎంపిక పోటీలు నిర్వహిస్తారని, 12న ఆసిఫాబాద్‌లోని ఆదర్శ క్రీడా మైదానంలో ఉమ్మడిజిల్లా బాలికల తుది ఎంపిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్‌లోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశం కోసం తుది ఎంపిక పోటీలు సికింద్రాబాద్‌లోని జిం ఖానా మైదానంలో జరుగుతాయన్నారు. ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు విజయవంతానికి డీడీలు, డీటీడీవోలు, ఏటీడీవోలు, ఏసీఎంవోలు, క్రీడాధికారులు, పీడీ, పీఈటీలు, కోచ్‌లు సహకరించాలని కోరారు.

పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు : ఎస్పీ

ఎదులాపురం, మార్చి 4: ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను మూసి ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ ముందుగా అందరికీ శుభాభినందనలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 4: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ ఎస్పీ డా జానకి షర్మిల పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ మోసగాళ్లు వర్క్ ఫ్రం హోం అని ఆకట్టుకునే వేతనాలని, పార్ట్ టైం జాబ్.. అంటూ మహిళలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను మహిళలు నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసం బారిన పడితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

పరిహారం చెక్కు అందజేత

బోథ్, మార్చి 4: నేరేడుపల్లి గ్రామానికి చెందిన మడావి సులోజన అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడింది. ఈ క్రమంలో అటవీశాఖ తరపున మంజూరైన ₹76,461 విలువైన చెక్కును అటవీశాఖ అధికారి ప్రణయ్ మంగళవారం ఆమెకు అందజేశారు. ఇక్కడ సిబ్బంది పరశురాం ఎఫ్ఎస్‌వో నాగురావు, ఎఫ్‌బీవో విఠల్ ఉన్నారు.

రెండు ల్యాబ్‌లు సీజ్

బేల, మార్చి 4: మండల కేంద్రంలో రెండు ల్యాబ్‌లను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాస్ మీడియా అధికారి రవి శంకర్ సీజ్ చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని పలు ఆర్ఎంపీ క్లినిక్‌లను జిల్లా ప్రోగ్రాం అధికారితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, మండల కేంద్రంలో అనుమతి లేని రెండు ల్యాబ్‌లను సీజ్ చేశామని తెలిపారు. ఆర్ఎంపీలు వారిస్థాయికి మించి వైద్యం అందిస్తున్నట్లు సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇకనుంచి నిరంతరం తనిఖీలు చేపడుతామని తెలిపారు. ఇక్కడ అధికారుల వెంకట్‌రెడ్డి, జిల్లా పోగ్రాం అధికారి వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి, మార్చి4: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్ పిలుపునిచ్చారు. మంగళవారం అందునాయక్‌తండా గ్రామంలో ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని మాజీ వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. పశు వైద్యాధికారి రాథోడ్ సుభాస్ పశువులకు టీకాలు వేశారు. ఇక్కడ ఏఎంసీ కార్యదర్శి జల్లా శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కఠిన చట్టాలు తీసుకురావాలి

ఎదులాపురం, మార్చి4: మహిళలపై జరుగుతున్న దాడులు, లైగింకదాడుల నియంత్రణకు ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకురావాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవనంలో ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల మహిళ దినోత్సవం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలపై జరుగుతున్న దాడుల నివారణకు చట్టాలు, ప్రభుత్వాలు చేయాల్సిన పనుల గురించి వివరించారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఖైంసా, మార్చి 4: ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఖైంసా మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ₹ వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు అర్హులన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీజులో 25శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్రీడా పోటీలు

నిర్మల్ అర్బన్, మార్చి 4: నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ అండ్ లాఫింగ్ అసోసియేషన్స్ (వాలా) దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అధ్యక్షులు నాలం శ్రీనివాస్ క్రీడాపోటీలను ప్రారంభించారు. వాలీబాల్, చెస్, కార్యం పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

పెంబి, ఫిబ్రవరి 4: నాగాపూర్ గ్రామంలో మంగళవారం రైతులకు ఎరువుల వినియోగంపై ఏవో నవీన్ అవగాహన కల్పించారు. అధిక మోతాదులో యూరియా వాడడంతో పంటలకు చీడపీడలను ఎక్కువగా ఆకర్షిస్తాయన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లాజోల్ 0.6 గ్రాములు, లేదా ఐసోప్రోతయోలిన్ 1.5మిల్లీ టీర్లు లేదా కాసుగా మైసిన్ 2.5 మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఇక్కడ ఏఈవోలు రాజ్‌కుమార్, నాగలక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఒత్తిడికి గురికావద్దు

లక్ష్మణచాంద, మార్చి 4: విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎంపీడీవో రాధిక సూ ంచారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రత్యేకాధికారి నవిత, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

కడెం: పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

● ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు ● పలు పాఠశాలలో వసతుల పరిశీలన

దిలావర్‌పూర్/లోకేశ్వరం/కడెం/ఖైంసా/ముథోల్/ఇంద్రవెల్లి/బేల/ఉట్నూర్/ కుంటాల/కుభీర్, నార్నూర్, మార్చి 4: ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా, పలు కేంద్రాలను మంగళవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులు సమయపాలన పాటించి 8.30గంటల వరకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 166మంది, సెకండియర్‌లో 186మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు అధికారులు తెలిపారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 109, సెకండియర్‌లో 110మంది పరీక్షకు హాజరుకానున్నట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కే గౌతమ్, డిపార్టుమెంట్ అధికారి బాలనంద్ తెలిపారు. కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 277మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాజన్న, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. ఖైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 332, సెకండియర్‌లో 374మంది, రెయిన్ కళాశాలలో ఫస్టియర్‌లో 363, సెకండియర్‌లో 293మంది, వశిష్ట జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 261 మంది, సెకండియర్‌లో 279పరీక్షలు రాయనున్నట్లు సీఎస్, డీవోలు తెలిపారు. ముథోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల, సాంఘిక సంక్షేమ కళాశాలలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్స్ తెలిపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఫస్టియర్‌లో182 మంది, సెకండియర్‌లో 224మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఫస్టియర్‌లో 277మంది, సెకండియర్‌లో 236మంది పరీక్ష రాయనున్నట్లు ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని క్రిసెంట్ కళాశాలలో ఫస్టియర్‌లో 170మంది, సెకండియర్‌లో 161మంది పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపాల్ బండారి వినోద్‌కుమార్ చెప్పారు. బేల మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఫస్టియర్‌లో 283మంది, సెకండియర్‌లో 282మంది, 14మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పరీక్ష ఇన్‌చార్జి వినోద్ తెలిపారు. కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఫస్టియర్‌లో 431మంది, సెకండియర్‌లో 432మంది ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. కుభీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 123మంది, సెకండియర్‌లో 139మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్, డీవోతోట శ్రీనివాస్ తెలిపారు. నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 474మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని సీఎస్ కే వీ కేశవులు తెలిపారు.

ముగిసిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

తలమడుగు: రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు, మార్చి 4: మండలంలోని భరంపూర్ గుట్టపై వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఉదయం నుంచే భారీ సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తుల నామస్మరణతో సాయంత్రం వేళ రథోత్సవం కనులపండువగా జరిగింది. తర్వాత భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు. అలాగే కుచ్లాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహించారు. దీక్షాపరులు వారిని దీక్షలు విరమించారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవార్చుకోవాలి

ఇచ్చోడ, మార్చి 4: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవార్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. మోచి సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ శివరెడ్డి, మామిడి విజయ్, రఘునాథ్ ఇట్కారే, గంగసాగర్, హన్మంతు, రవి, ఆదేశ్, భగవాన్, రామారావ్, కేశవ్ ఉన్నారు.

విద్యార్థులు నష్టపోతున్నరు

● బీఆర్ఎస్ మైనార్టీ నేత సయ్యద్ సాజిదొద్దీన్
● చాందా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన

ఎదులాపురం, మార్చి4: ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్ 2 స్కూల్‌లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ సాజిదొద్దీన్ మండిపడ్డారు. మంగళవారం వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ నాయకులతో కలిసి ఆయన పాఠశాలను సందర్శించారు. ఐదో నుంచి పదో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 377మంది విద్యార్థులు ఉండగా, ఉపాధ్యాయుల లేని కారణంగా కేవలం 182మంది మాత్రమే స్కూల్‌కు హాజరయ్యారన్నారు. ఆరు నెలలుగా బయోసైన్స్, మ్యాథ్స్, సోషల్, సైన్స్, డిప్యూటీ వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు లేని కారణంగా విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపడానికి ఇష్టపడడం లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ట్యూషన్లు చెప్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు సలీం పాషా, మాజీ కౌన్సిలర్ సలీం, ఇతర పార్టీల నాయకులు సాజిద్ ఖాన్, షేక్ నజీర్, సయ్యద్ ముజాహిద్, తదితరులు ఉన్నారు.

చాందా మైనార్టీ పాఠశాలను సందర్శిస్తున్న ఆయా పార్టీల నేతలు

ఘనంగా లైన్‌మెన్ దివస్

● సిబ్బందికి సన్మానం

ఎదులాపురం, మార్చి 4: విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బంది సేవలు అభినందనీయమని చీఫ్ ఇంజినీర్, కన్స్ట్రక్షన్ జేఆర్ చౌహాన్ పేర్కొన్నారు. టీజీఎన్ పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు మంగళవారం లైన్‌మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బందిని సన్మానించారు. ఇక్కడ జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, ఎల్ఐ, ఎస్ఆర్, ఫోర్మెన్లు, తదితరులు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించాలి

తాంసి/నిర్మల్ అర్బన్: పాఠశాలలకు లాప్‌టాప్, ట్యాబ్ అందజేస్తున్న డీఈవోలు ప్రణీత, రామారావు

● ఆదిలాబాద్, నిర్మల్ డీఈవోలు ప్రణీత, రామారావు
● పాఠశాలలకు లాప్‌టాప్‌లు అందజేత

తాంసి, మార్చి 4: విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలని ఆదిలాబాద్ జిల్లా విద్యాధికారి ప్రణీత పేర్కొన్నారు. సమగ్రశిక్ష తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు అటల్ ఇన్నోవేషన్ మిషన్‌లో భాగంగా మండలంలోని కప్పర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐసీటీ ల్యాబ్‌లో భాగంగా లాప్‌టాప్, 25 ట్యాబ్‌లను హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయుడు కిష్టన్నకు డీఈవో అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేపడుతున్న కృషిని డీఈవో అభినందించారు. త్వరలో పాఠశాలకు మరో పది కంప్యూటర్లు, ప్రింటర్ రానున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఇక్కడ డీఎస్‌వో రఘురమణ, సెక్టోరియల్ ఆఫీసర్ నారాయణ, సీఎంవో సుజాత్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

నిర్మల్ అర్బన్, మార్చి 4: జిల్లాలో 17పీఎంసీ పాఠశాలలకు మంజూరైన లాప్‌టాప్‌లను డీఈవో రామారావు మంగళవారంఉపాధ్యాయులకు అందజేశారు. పీఎం శ్రీ ద్వారా జిల్లాలో 20 పాఠశాలలు ఎంపికకాగా, 17పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, ఇతర పరికరాలు మంజూరైనట్లు తెలిపారు.

ఎదులాపురం, మార్చి 4: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లాప్‌టాప్‌లు అందిస్తుందని డీఈవో ప్రణీత పేర్కొన్నారు. సమగ్రశిక్షణ నుంచి వచ్చిన 19ల్యాప్‌టాప్, 13ట్యాబ్‌లను మంగళవారం డైట్ కళాశాలలో విద్యార్థులకు డీఈవో అందజేసి, మాట్లాడారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందని, ఇందుకోసం హెచ్ఎంలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు పంపిణీ చేసిందన్నారు. ఇక్కడ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత్, సెక్టోరియల్ అధికారి నారాయణ, జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, అసిస్టెంట్ సైన్స్ అధికారి భాస్కర్, డీఈవో సీసీ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

ప్రతిభకు వెలికితీసేందుకే సృజన్ టెక్ ఫెస్ట్

ఎదులాపురం, మార్చి 4: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి సృజన టెక్ ఫెస్ట్ (2024-25) నిర్వహిస్తున్నామని సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో సృజన టెక్ ఫెస్ట్‌లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను పరిశీలించారు. న్యాయ నిర్ణేతలు (విద్యుత్‌శాఖ ఏఈ రవి, అధ్యాపకురాలు భర్గవి) విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి.. వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయి సృజన టెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రిక్, కంప్యూటర్ విభాగం విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ బండి రాంబాబు తెలిపారు. ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపించినట్లు తెలిపారు. కంప్యూటర్ విభాగం ఇన్‌చార్జి హెచ్‌డీ సంగీత, ఎలక్ట్రిక్ విభాగం ఇన్‌చార్జి హెచ్‌డీ క్రాంతికుమార్ ఉన్నారు.

అథ్లెటిక్స్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న వీసీ

అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభం

బాసర, మార్చి 4: బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం అథ్లెటిక్స్ క్రీడా పోటీలను వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పోర్ట్స్ డేలో భాగంగా 30అథ్లెటిక్స్ క్రీడా పోటీలను వీయూనీతోపాటు ఇంజినీరింగ్ విద్యార్థులకు నిర్వహిసున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోటీల్లో 100మీ. 200మీ. 400మీ. 800మీ, 1500మీ, 5కి.మీ, 10కి.మీ, పరుగుపందెం, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, రిలే రేసులు తదితర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏవో రణదీర్ సాగి, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, పీడీలు రవికిరణ్, శ్యాంబాబు, పీఈటీలు రఘువీర్, వసంత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మొదలైన నృత్యశిబిరం

బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం కథక్ నృత్య శిబిరం ప్రారంభం అయినట్లు వీసీ గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పిక్‌మేకే హెరిటేజ్ క్లబ్ ఆర్జీయూకేటీ బాసర ఆధ్వర్యంలో ఐదు రోజుల కథక్ నృత్య శిబిరాన్ని ఈ నెల 8 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ కథక్ నృత్యకారిని ఆర్తి శంకర్, తన శిష్యురాలు రచన ఈ శిబిరంలో నృత్యం నేర్పించనున్నట్లు చెప్పారు. సాంస్కృతిక కళలను కేంద్ర బిందువుగా బాసర మారన్నట్లు తెలిపారు.

ఇద్దరు భార్యలతో దొంగల ముఠా

● మాటల్లో పెడుతారు.. లూటీ చేస్తారు
● ఆదిలాబాద్‌లో ఒంటరి మహిళ లే లక్ష్యంగా చోరీలు
● సతీమణులు అరెస్ట్.. భర్త పరారు

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు

ఎదులాపురం, మార్చి 4: ఈజీ మనీ లక్ష్యంగా తన ఇద్దరు భార్యలతో ఒంటరి మహిళలను మాటల్లో పెట్టి దొంగతనాలు చేస్తున్న ముఠా గుట్టురట్టయింది. పోలీసులకు దొరికిపోయింది. ఇద్దరు భార్యలను అరెస్ట్ చేయగా, భర్త పరారీలో ఉన్నాడు. టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర, ఔరంగాబాద్ తాలూకాకు చెందిన తేజ సిందేకు ఇద్దరు భార్యలు మైన సిందే, జ్యోతి సిందే. ఒంటరి మహిళలే లక్ష్యంగా దొంగతనాలు చేసి ఈజీగా మనీ సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇద్దరు భార్యలతో ముఠా ఏర్పాటు చేశాడు. ఈ క్రమంలో ముగ్గురూ కలిసి గత నెల 23న మహారాష్ట్ర నుంచి జిల్లాకు వచ్చారు. ఆదిలాబాద్ బస్టాండ్‌లో ఉట్నూర్ మండలం నాగాపూర్ వెళ్లేందుకు ఏరుకొండ లక్ష్మి అనే మహిళ తన రెండు పెద్ద బ్యాగులతో బస్సు ఎక్కుతుండగా, వీరు గమనించారు. మైనాసిందే ఆమె వద్దకు వెళ్లి, మాటల్లో పెట్టగా, మరోవైపు ఆమె హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి జ్యోతి సిందే ఒక చైన్, నక్లెస్, కమ్మలు, ఉంగరం, ఆరు తులాల బంగారం దోచుకెళ్లింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం ఆదిలాబాద్ బస్టాండ్‌లో ఇద్దరూ అనుమానాస్పదంగా కనిపించగా, పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, నేరాన్ని ఒప్పుకున్నారు. అంతేకాదు కొద్దిరోజుల క్రితం అంబేద్కర్ చౌక్‌లో మరో మహిళ హ్యాండ్ బ్యాగ్‌ను దొంగలించినట్లు ఒప్పుకున్నారు. కాగా, ఇద్దరు భార్యలు దొంగతనాలు చేస్తున్న సమయంలో భర్త వారికి సహకరిస్తుంటాడని సీఐ వివరించారు. కాగా, మైన సిందే, జ్యోతి సిందేను రిమాండ్‌కు పంపగా, భర్త పరారీలో ఉన్నాడని, గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇక్కడ ఎస్ఐ విష్ణుప్రకాశ్, సిబ్బంది బబిత, అనసూయ, నరేందర్, ప్రవీణ్ ఉన్నారు.

ఆర్థిక సాయం

ఖానాపూర్ రూరల్, మార్చి 4: ఖానాపూర్ మండలం (ఆర్) బావపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్-ప్రేమల దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, బాధిత కుటుంబానికి రాజురా ఆటో యునియన్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ చేగంటి మల్లేశ్, మహేశ్, పెద్ది రాజు, రత్నం, రవి, శ్రీనివాస్, రాజేశ్వర్, సురేశ్ దేవ్, రాకేశ్ ఉన్నారు.

దిలావర్‌పూర్ మార్చి 4: మండల కేంద్రంలో విజేత పాఠశాల విద్యార్థులు మంగళవారం కుష్టవ్యాధిగ్రస్తుల సోసైటికి రూ.6,703 అందజేశారు. అంగవైకల్యం గల పిల్లలను ఆదుకోవాలనే లక్ష్యంతో తమ తల్లి దండ్రులు ఇచ్చిన నగదును జమ చేశామని వారు తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు సురేష్, సురేశ్, సతీశ్, ప్రతిభ భువన, తదితరులు ఉన్నారు.

పాఠశాల సందర్శించిన డీఈవో

సోన్, మార్చి 4: కడ్తాల్ ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈవో రామారావు సందర్శించారు. తరగతి గదులు, పాఠశాలను తనిఖీ చేసి, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ వెంకటేశ్వర్, పరీక్షల సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

అవగాహన కోసమే పీఎం శ్రీ స్కీం

నేరడిగొండ